# పంపకం

--కె.వరలక్ష్మి

"ఇదివరకు పంచాయతీ అంటే ఇలాగుండేదా, కాకిపేత కవురంపిత్తే ఒచ్చి వాలిపోయీవోరు జెనం" – అసహనంగా కుర్చీలో అటూ ఇటూ కదిలి ఆర్పేసిన చుట్టని మళ్ళీ వెలిగించాడు సర్పంచి. "ఎనిమిది గంటలకి పంచాయితీ మొదలవుద్దని సెప్తే తొమ్మిది కావత్తాంది, అసలైనోళ్లే అయిపులేకుండా పోతే ఎలాగయ్యా, ఎబ్బెబ్బే.."

"మావయ్యా, అందరికీ టీలు పంపించమంటావేమో అడగమంటందమ్మ" జారిపోతున్న నిక్కర్ని ఓ చేత్తో పైకి లాక్కుంటూ ఎదురింటి గుమ్మం లో ప్రత్యక్షమయ్యాడు ఎనిమిదేళ్ళ కుర్రాడొకడు. ఇప్పుడు జరుగుతున్న చర్చంతా ఆ ఇంటిని గురించే.

"ఈ డెవడీ బుడ్డోడు?"

"మా అక్క కొడుకండి, ఆఖరోడు" అన్నాడు రామ్మూర్తి.

"మన సుబ్బులు కొడుకే? ఎంతమంది పిల్లలూ?"

"నలుగురండి, ఇద్దరాడ, ఇద్దరు మొగ"

"నీ బావ పోయేటకాదూ ఆ మధ్య, ఈళ్లందర్నీ ఇక్కడికి తీసుకొచ్చేసేరా?"

"లేదండి, మాయమ్మ పోయిందనొచ్చేరు. ఏదో ఆళ్లున్న ఊళ్లోనే ఆ పిల్లల్నేసుకుని అలాగ పాట్లుపడతందండి"

"వస్తన్నాదొస్తన్నాడు" అన్నారెవరో. వీధి చివర మలుపుతిరిగి వస్తున్న శంకర్రావుని చూసారందరూ. స్తంభానికి చేరబడి తలదించుక్కూర్చున్న రామ్మూర్తి కళ్ళ పైకెత్తి తమ్ముణ్ణి తీక్షణంగా చూశాడు. కాఫీ రంగు పేంటులో తెల్లచొక్కా ఇన్షర్ట్ చేసుకుని నిగనిగలాడే బూట్లు వేసుకుని పేంటు జేబుల్లో చేతులుంచుకుని స్థిమితంగా నడిచి వస్తున్నాడు శంకర్రావు.

"మునిగిపోయేవోడికీ, ఒడ్డునున్నోడికీ తేడా అదే" అన్నాడు కనుబొమల్తో రామ్మూర్తి నీ శంకర్రావునీ పక్కనున్న వాడికి సైగచేసి చూపిస్తూ పరశురామం గారు. ఆయన స్కూలు టీచరు. ఇరవై ఏళ్ళుగా అదే వూళ్లో పని చేసి రిటైరయ్యాక అక్కడే స్థిరపడ్డాడు. పంచాయతీ మెంబరుగా ఆయన్నీ పిలుస్తుంటారు. చిన్నదో పెద్దదో ఉద్యోగమంటూ ఉంది కాబట్టి శంకర్రావు ఒడ్డున ఉన్నవాడు ఆయన దృష్టిలో.

"ఎన్నొచ్చిన పదిమంది కూడా రాలేదే ఇయ్యాల" అన్నాడు సర్పంచిగారు.

"ఈ రోజుల్లో ఎవరికండీ ఇలాంటి యవ్వారాలమీద ఆసక్తి? టీవీలొదిలి వొస్తన్నారా జనాలు!" పెదాయన మునసబుగారు నిరసనగా వాంద్రించి ఉమ్మేసేడు.

"అసలైనోళ్ళిద్దరూ ఒక్కేసినట్టేగదా, కానిచ్చేద్దాం పట్టండి".

శంకర్రావు నేరుగా పంచయాతీ ఆఫీసు వరండాలోకొచ్చి చిన్నట్లాగా బల్ల మీద కూర్చోబోయి, అన్నగారు కింద కూర్చున్నాడని గమనించి ఆగాడు. రెండడుగులు వెనక్కి నడిచి మరో స్తంభానికి చేరబడి నిల్చున్నాడు. జేబుల్లోంచి చేతుల్ని మాత్రం తియ్యలేదు.

"ఆ పంట్లాం జేబుల్లో పిస్తోళ్ళైనా ఎట్టుకొచ్చేవేంట్రా శంకరం, ఆ సేతులు తియ్యెసె" అన్నాడు బావ వరసైన రాజులయ్య.

శంకర్రావు వెంటనే చేతుల్ని బైటికి తీసేసి ఒక్క నిముషం ఏం చేయాలో తెలియక గోళ్లు గిల్లుకుని, ఉసూరని చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

అంతసేపూ అతన్నే గమనిస్తున్న సర్పంచి నోటికరిచే చుట్టని ఆర్పేసి రెండువేళ్లలో దాని అంచుల్ని నలిపేస్తూ "ఏరా శంకరయ్యా, ఆడేవన్నా మీ బస్తీ అనుకున్నావేంట్రా, పంచాయితీ ఎనిమిది గంటలకంటే స్థిమితంగా ఏని మిదిన్నర దాటేకొచ్చేవు" అన్నాడు.

"రోడ్డు చివర హోటలుకెళ్ళి కాఫీ తాగివచ్చేసరికి కొంచెం ఆలీసెమైంది" అన్నాడు అతి కేజువల్‌గా శంకర్రావు.

"ఆడికీవూళ్లో అన్నా వదినా అప్పుడే చచ్చేరనుకుంటున్నాడు చూడండి. హోటేలుకెళ్ళి కాఫీ తాగి వస్తున్నాడంట" రామ్మూర్తి మొహం ఉక్రోషంతో కంద గడ్డలాగైపోయింది. కళ్ళల్లో నీళ్ళొక్కటే తక్కువైనట్టుంది.

"పోన్లే పోన్లే, ఆడిజేబులో డబ్బులలా గెంతుతున్నై. కాఫీకి రోడ్డు చివరికి, భోజనానికి బస్తీకి ఒటేలు కెళ్లొస్తాడు, ఆడా దిష్టం. అసలు విషయానికొద్దాం. నువ్విలాగొచ్చి బల్లమీద కూచో రామ్మూర్తీ, ఆడలాగెంత సేపునుంచునుంటాడు" అన్నాడు సర్పంచిగారు.

రామ్మూర్తి లేచొచ్చి బల్లమీద చతికిలబడ్డాడు. ఎదుటిబల్లమీద శంకర్రావు కూర్చున్నాడు. అతను అన్నగారి వైపు చూడనైనా చూడడంలేదు.

"ఏవంటావురా శంకరం?" అన్నాడు సూటిగా విషయానికొస్తూ మునసబు గారు.

కావడం లేదు.

"అది కాదురా, రామ్మూర్తి ఆడపిల్లలు గలోడు. నీకా ఇద్దరూ మొగపిల్లలే. నువ్వు కాస్త ఆలోచించి అడగమని కదా నిన్నట్నుంచి మేం పోరతన్నాం"

"మరలాంటప్పుడు ఈ వాటాలిలాగెందుకేసేరు? చిన్నోడిని ముందుగా నన్నే ఎంచుకోమని ఎందుకన్నారు, ఆయన్నే ముందుగా కోరుకోమనక పోయేరా! మళ్లీ ఇపుడీ మతలబులేంటి?" నిష్ఠూరంగా అన్నాడు శంకర్రావు. "నీకిద్దరు మొగపిల్లలున్నారని పదేపదే రొక్కిస్తున్నారెందుకు, ఈ కాలంలో మొగపిల్లలకే ఖర్చు ఎక్కువౌతుంది తెల్సా! ఆడపిల్లలకి పెళ్ళిళ్లు చేసి అత్తోరిళ్లకి పంపించేస్తే గొడవొదిలిపోతుంది. మొగవెధవలకలాగ కాదే, చిన్నప్పట్నుంచి కాన్వెంటు చదువులూ, షోకులూ, ఆపైన ఉద్యోగం వచ్చేదాకా ఆళ్లపెంపకాలూ... ఎంత ఖర్చో తెల్సా'

"ఓసోస్, నాకు తెలవకడుగుతాను, మరి మీ అన్నయ్య నిన్నల్లాగ పెంచలేదేంట్రా?" అన్నాడు రాజులయ్య.

"ఆరోజులు వేరు..." నీళ్లు నమిలాడు శంకర్రావు.

"మనుషుల్లో ప్రేమలూ ఆప్యాయతలూ ఉండాలిగాని ఏ రోజులూ వేరు కావురా శంకరం. కూలీనాలీ చేస్తగానే ఆ ఎకరం కొండ్రా, ఆ రెండు గదుల ఇల్లూ సంపాదించడానికి మీ-అయ్య ఎన్నిపాట్లు పడ్డాడో మీకు తెలవదు. నాకు తెలుసు. నీ చిన్నతనంలోనే ఫీ అయ్యపోతే మీ అన్న రామ్మూర్తి రెక్కల కష్టంచేసి, ఉన్నదనకా అటిని నిలబెట్టేడు. మొదట్నుంచీ బస్తీల్లో అస్టళ్ళలో చదువుకున్నోడివి, చదువవుతూనే నాలుగు రాళ్ళు సంపాదించే ఉద్యోగంలో చేరినోడివి కాబట్టి నీకీ పల్లెటూళ్ళలో బతుకులెంత గడ్డుమారి పోయేయో తెలవదు. పెద్దోణ్ణి నేనెందుకు చెప్తున్నానో విను"– శంకరం విన్నటంత పెడసరంగా లేదని చూస్తూనే పసిగట్టాడు ముసలాయన. అందుకే నచ్చచెప్పడానికి పూనుకున్నాడు. ఉన్నట్టుండి శంకర్రావుకెందుకో చివ్వున కోపం వచ్చింది. "ఈ రాజకీయాలేం నాకు తెలీవని అనుకోకండి. మీరూ మీరూ ఒక ఊళ్ళో ఉంటున్నారు. అందుకే అందరూ కలిసి ఒకే మాట మీద నిలబడి ఆయన తరపున మాట్లాడుతున్నారు. అయినా ఇదేం పంపకాలెయ్యడం? సగం ఇల్లు, సగం పొలం పంచొచ్చుగా! పుట్టి పెరిగిన ఇంటిమీద

ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక, న్యూజెర్సీ తెలుగు కళాసమితి, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో 3,000 రూ. గెలుచుకొన్న (ద్వితీయబహుమతి) కథ

వాకు మాత్రం మమకారం ఉండదా?"

ముసలాయన పగలబడి నవ్వేదు. నవ్వి నవ్వి కళ్ళల్లో నీళ్ళొచ్చాక ఆగేదు. అందరూ ఆయనవేపే చూస్తున్నారు.

"ఒరేయ్ బాబూ, ఈ ముసిల్లో దేంట్రా ఉన్నదుస్నట్టు మాట్లాదుతున్నాదని అన్నదమ్ములిద్దరూ అనుకుంటే అనుకోండిగానీ నేనొక్క మాటంటాను. మీకిద్దరికీ ఆ ఇంటిమీద అంత మమకారం ఎందుకుట్టిపడిపోతందో నేనెవా, ఆ ఇల్లు రెండు గదులదే గావచ్చు, ఆ ఇంటిచుట్టూ ఉన్న ఖాళీ స్థలం అరెకరం ఉంది. ట్రంకు రోడ్డు పక్కనంతా షాపులు పెరిగిపోయి ఆ స్థలానికి ఏలువ విపరీతంగా లేచిపోయింది. అమ్ముకుంటే లక్షలొస్తాయి లేదా షాపులు కట్టుకుంటే పెట్టిన పెట్టుబడి ఎద్యాన్నల రూపంలో వచ్చెయ్యగా వెలవెలా చెట్టునుంచి రాలి పడినట్టు అద్దె రూపాయలొస్తాయి. అందుకే రామ్మూర్తి చెప్పినట్టే పొలం ఒక వాట్నాకీ, ఇల్లొక వాటాకీ ఏసి పద్ధతి ప్రకారం చిన్నోణ్ణి కోరుకోమనగానే ఇల్లే కావాలన్నాదు. రామ్మూర్తి మట్టుకు రామ్మూర్తి తమ్ముణ్ణెలాగైనా ఒప్పించి ఆ ఇల్లే లాక్కోవాలని చూస్తున్నాదు. తల్లి పోగానే పంపకాలంటూ సిద్ధపడదానికి ముందు మీకో తోఋట్టువు ఆడదాయి ఉందనీ పెళ్ళిచేసుకుని పరాయింటికెళ్ళేవరకూ మీ ఇంటిచాకిరీ అంతా ఆయమ్మే చేసిందనీ, రోజంతా ఊరిమీదుండి పెరిగే మగోడికన్నా ఇల్లంటుకుని పెరిగిన ఆడపిల్లకే పుట్టింటిమీద మమకారం ఎక్కువగా ఉంటాదనీ మీ కన్పించిందా అసలు? తల్లి పోయినవ్వుదు మీదపడి ఏద్చిందెవ్వర్రా, మవ్వా మీయన్నా? ఇంకా ముక్కుపచ్చలారని మీ బిడ్డల్ని తాత ఆస్తికి వారసుల్ని చేసేస్తున్నారే, మీ తండ్రి రక్తం పంచుకుపుట్టిన మీ తోబుట్టువు నలుగురు బిడ్డల్తో, భర్తలేక నానా అవస్థలూ పదుతుంటే, మీకేమైనా ఆ విషయం మనసులోకొచ్చిందా అసలు? అదేమంటే మా యక్క పెళ్ళినాటికే ఆడోళ్ళకి ఆస్తిహక్కు లేదంటారు. హక్కుల మాట పక్కనెట్టి మనుషుల్లాగా ఆలోచించండ్రా. మీరింతంత గుంట పిల్లలప్పట్నుంచీ వాకు తెలుసు. చిన్నప్పుదు మీ కష్టాల్ని సుఖాల్ని పంచుకుంటూ మీ ఇంట మరో ప్రాణి పెరిగిందనే మాట నొకసారి మననం చేసుకోండ్రా..." – తను చెప్పాల్సిందింకేం లేనట్టు ముసలాయన కర్రరాటించుకుంటూ లేచి నిలబద్దాదు.

తొమ్మిదింటికల్లా అన్నం తినకోతే ఆయన ముసలిప్రాణం రెపరెపలాడుతుంది. అనుకోకుండా అన్నదమ్ములిద్దరి చూపులూ కలుసుకున్నాయి–

# నవ్వు

నవ్విన రత్నముల్ పొదిగి నవ్యత జేరి వరింపగావలెన్
చివ్వుమనంగరాదు మది చెంగున దూకుచు క్రోధమందగన్
రివ్వున సాగు మేఘముల రీతి జనించెడు హాయి గొల్పగా
నవ్వెడు నవ్వె నవ్వు యిలనాతడె నిల్చును సుప్రసన్నుడై!

కెవ్వున కేకవేసినటు ఘీంకృత హాసము సేయ దేహమున్
జివ్వను నాళముల్ సురిగి జీవిక గాయమునొందు చుండెడిన్
అవ్విధి నవ్వకుండ చిరుహాసము జేసిన ఔషధంబు, ఆ
నవ్వు ధరించువాడె భువినంత విరాజిలు సుప్రసన్నుడై!

నవ్వుచునుండగానెపుడు నాల్గువిధమ్ముల చేటుగాదు, యిం
కెవ్విధి నవ్వినన్ పరుల హేళన జేయుచు హాస్యమాడినన్
నవ్వుల పాలెయౌదురది నవ్వది భంగుల నష్టమౌను ఆ
నవ్వును వీడువాడు యిల నాట్యమునాడును సుప్రసన్నుడై!

మువ్వలు మ్రోగినట్లు మది మోదమునందగ నవ్వుచుండ లే
జవ్వని పంచియిచ్చు సరసాల రసాలము గుర్తురావలెన్
సవ్వడి లేని నవ్వు యిల సాత్వికమై యలరారుచుండ ఆ
నవ్వును సల్పువాడె మహినంత జయించును సుప్రసన్నుడై!

నవ్వు రసాలమై చెలగు, నవ్వు సువాసన జిమ్ముచుండు లే
నవ్వు విశాలమై పొసగు నవ్వు విషాదము పార్రద్రోలెడిన్
నవ్వు వికాసమై దనరు, నవ్వు విరాజిలు నోషధీ వలెన్
నవ్విన గౌరవింపబడు నాతనె సాగును సుప్రసన్నుడై!

నవ్వు సమస్యలన్ మరచు, నవ్వు ప్రశాంతత గూర్చుచుండెడిన్
నవ్విన రోగముల్ దొలగు, నవ్విన బాధలు తీరునీభువిన్
అవ్విధి నవ్వినంత విరహాగ్నులు సైతము మంచు గావలెన్
నవ్విన వాడు దు:ఖముల నాశము చేయును సుప్రసన్నుడై!

నవ్విన సిగ్గు దొంతరలు నాట్యములాడి హసింపగావలెన్
నవ్విన మొగ్గ విచ్చుకొని నవ్య సుమమ్ముగ మారి పోవలెన్
నవ్విన భగ్గుమన్న కుల నాయక ద్వేషము లారిపోవలెన్
నవ్వి యోధుడే నిలుచు నవ్య విధాతగ సుప్రసన్నుడై!


ప్రేయసి నవ్వినన్ ప్రియుడు ప్రేమ రసాంబుధి మున్కవేయు ఆ
హాయిని గుర్తు చేసికొని అచ్చెరువొందును జన్మజన్మలన్
బాయని ప్రేమ బంధములు భావనలెల్ల లిఖింపచేయు ఆ
హా! యన నవ్వినన్ మనసునద్భుత పర్వును సుప్రసన్నుడై!

కొమరుని లేత నవ్వు మది కోమలమై యలరారుచుండు ఆ
మమతల మాధురీ ఝురులు మానవతాత్మను గ్రుమ్మరించెడిన్
సుమదళ మాలవోలె కడు సున్నిత భావ విశేష హాసముల్
అమరిన జీవియే భువిని హాయిగ సాగును సుప్రసన్నుడై!

అమరులు నవ్వగాక! అది యందని ద్రాక్షగ నింగినుండెడిన్
సుమములు నవ్వగాక! అవి సూర్యుని వేడికి వాడిపోయెడిన్
మమతలు నవ్వగా నరుడు మంజుల నాట్యము లాడుచుండు ఆ
అమలిన హాసమున్ సలుపునాతడె వెల్గును సుప్రసన్నుడై!

కొందరు నవ్వుచుంద్రు కొనగోటను మీటు విపంచివోలె, యిం
కొందరు నవ్వుచుందురతి కోమల భావములుద్భవింపగా
కొందరి నవ్వులో నిలుచు కోయిల పాటల మేళవింపు ఆ
చందము నవ్వువాడె యిల జాగృతి నొందును సుప్రసన్నుడై!

– శేషం సుప్రసన్నాచార్యులు
Choppadandi, India.




## నిద్ర

"ఈ హోటల్ పైన లాడ్జింగ్ కూడా ఎందుకు పెట్టారంటావ్?" అడిగాదు వంశీ.

"ఈ హోటల్‌లోని భోజనం చేసిన వాళ్ళకి నిద్రొచ్చేస్తుంది. పైకెళ్ళి రూమ్‌లో పదుకుంటారని" చెప్పాదు సర్వర్.

– పి.వి.మురళీకృష్ణ

# ఏలరా నా మెహెరు

ఏలరా నా మెహెరు ప్రియతమా.... ||ఏలరా||
ఏల నాపై అలుక ప్రియతమా.... ||ఏలరా||

మది దలచి మది దలచి మనసార వలచి
నినుగోరి దరిజేర ప్రియమార నను జేరి.... ||ఏలరా||
మౌనమైనా విడవు మోమైన జూపవు
ఏమౌదునోయన్న యోచనే చేయవు.... ||ఏలరా||
నావాడవని నిన్ను నమ్మియున్నందుకు
నలుగురిలో నా బ్రతుకు నవ్వు పాలాయెరా.... ||ఏలరా||
చేలనై ఈ లీల నీ మ్రోల నే వ్రాల
జాలి జూడవదేల ? జగడమా ? లీలా ?.... ||ఏలరా||

మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, NJ.